# రక్తదానం ప్రాణ దానమే...!

- వేగం వద్దు.. ప్రాణం ముద్దు..
- ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్



మొక్కలు నాటుతున్న ఎస్పీ

**ఏలూరుబ్యూరో, (ఆంధ్రప్రభ):** 36 వ జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలలో భాగముగా ఈరోజు అనగా బుధవారం ఏలూరు లో డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కార్యాలయంలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఉచిత రక్తధన శిబిరము ను ప్రారంభించి అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాలలో కొల్ల ఉత్తమమైన దానము అని రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లేనని ఆపద సమయంలో రక్తం లేక ఎంతోమంది వారి యొక్క జీవితాలను కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయటం వలన ఎటువంటి దుష్ప్రభావాలు కలగవని రక్తాన్ని దానం చేయడం వలన రక్తము మరలా తయారు చేయగలదు మన శరీరం ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి ఎదుటివారికి ప్రాణాల కొరకు రక్తదానం చేయాలని హితవు పలికినారు. ఈ శిబిరంలో రక్తాన్ని దానం చేసిన ప్రతి ఒక్కరిని జిల్లా ఎస్పీ అభినందించినారు. రహదారి ప్రమాదాల వలన ఎంతోమంది వారి యొక్క జీవితాలను కోల్పోతూ వారి కుటుంబానికి పెద్దదిక్కు లేకుండా అనాధలను చేస్తున్నారని ప్రతి ఒక్కరూ కూడా రహదారి నియమ నిబంధనలను అనుసరించి వేగం వద్దు ప్రాణం ముద్దు అని గ్రహించాలన్నారు. జిల్లా ఎస్పీ ట్రాన్స్పోర్ట్ కార్యాలయంలో మొక్కులు నాటారు. ఏలూరు డిఎస్పి డి. శ్రావణ కుమార్ ,ఎస్.కె కరీం , డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్, కృష్ణారావు ఆర్టీవో ఏలూరు ఎండి మదీనా ఆర్టీవో జంగారెడ్డిగూడెం బి భీమారావు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జమీర్ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అజ్మీరా బద్దు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పి నరేంద్ర బాబు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి ప్రజ్ఞ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఎన్ఆర్కేఆర్లో 15న ట్రాన్స్-2025

**భీమవరం, ఫిబ్రవరి 12, (ఆంధ్రప్రభ):** ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ (ఈసీఈ) ఆధ్వర్యంలో ఈ నెల 15న ట్రాన్స్ - 2025 పేరుతో టెక్నికల్ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణం రాజు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను కళాశాల సెక్రటరీ కం కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు , ట్రాన్స్ నిర్వాహక కన్వీనర్, ఈసీఈ విభాగం హెడ్ ,డాక్టర్ ఎన్.ఉదయ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ వెలుగు తీసేందుకు ట్రాన్స్ పేరుతో ప్రతి ఏడాది కార్యాక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లుగా కె.లక్ష్మి దివ్య,ఎన్.వి.ఫణి సాయికుమార్, ఎ.వి.ఎస్.సూర్య వర్మ వ్యవహరిస్తున్నారు. విద్యార్థి కోఆర్డినేటర్లుగా ఆర్.ఎన్.వి.శివ సాయి, పి.హర్షవర్ధన్, కె.యస్వంత్, ఎం.పద్మ ప్రావిణ్య, ఎన్.సుస్మిత, డి.శ్యామల వ్యవహరిస్తున్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కళాశాల సెక్రటరీ


## శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 27 ఫిబ్రవరి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942513307 | తంగెళ్ళపల్లి ఎస్.కుమార్ | తండ్రి తంగెళ్ళపల్లి | 1-168, తూర్పు వీధి, తడికెలపూడి, తడికెలపూడి, కామవరపుకోట మండలం, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్ 534452 | 11-10-2024 | 1,41,149.05 |

**వేలం తేది : 27 ఫిబ్రవరి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


# బాల రావమ్మ ఆలయాలకు పోటెత్తిన భక్తులు

- పాలు, పొంగళ్ళు సమర్పించి మొక్కలు తీర్చుకున్న భక్తులు
- ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**ఆగిరిపల్లి, ఫిబ్రవరి 12, (ఆంధ్రప్రభ):** మాఘ పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ దుగ్గిరాల బాల రావమ్మ ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. మండల పరిధిలోని తోటపల్లి, కనసానపల్లి, ఆగిరిపల్లి లోని అమ్మవార్ల ఆలయాలకు బుధవారం తెల్లవారుజాము నుండే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మాఘ పౌర్ణమి పురస్కరించుకుని ఈనెల 10వ తేదీన ప్రారంభమైన ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఈ ఉత్సవాలలో పలు సాంస్కృతి కార్యక్రమాలు, కోలాటాలు, గానకచేరీలు, పౌరాణిక నాటకాలు, అన్నసంతర్పణ కార్యక్రమాలతో మండలంలోని మూడు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మ వాళ్లకు ఇష్టమైన పాల పొంగళ్లను నైవేద్యంగా సమర్పించి, భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. సంతానం కలగని భక్తులు అమ్మవార్ల ఆలయ వెనుక భాగాన పానాచారి పడ్డారు. ఇలా చేస్తే , అమ్మవారు కరుణించి సంతానం కలుగు చేస్తారని నమ్మకం. తోటపల్లి, కనసానపల్లి, ఆగిరిపల్లి లోని దుగ్గిరాల బాల రావమ్మ ఆలయాల ద్వజస్తంభాల వద్ద భక్తులు తమ కోరికలను నెరవేర్చుకున్నారు. డప్పు వాయిద్యాలు, జానపద నృత్యాలు, కోలాటాలు, చెక్కభజనలు, గాన కచేరీలు, సినీ గేయాలు డాన్సులు, చిత్రచిత్ర వేషాలతో పిరమిడ్లు గులిపే విద్యుత్తు లైట్లతో, సుందరంగా ముస్తాబు చేసిన ప్రభలతో ఊరేగింపు నిర్వహించారు. సుమారు తోటపల్లి ఆలయం వద్ద 20 వేల మందికి, కనసానపల్లి ఆలయం వద్ద 10 వేల మందికి ,



ఆగిరిపల్లి దుగ్గిరాల బాలరావమ్మ

ఆగిరిపల్లి ఆలయం వద్ద 10 వేల మంది భక్తులకు అన్నదానం జరిగింది. ఈ సందర్భంగా ఆలయాల వద్ద విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, మడుపల్లి కుటుంబ సభ్యుల నేతలతో భక్తులకు మజ్జిగ ప్యాకెట్లను ఉచితంగా అందజేశారు. భక్తులకు ఆలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలో భాగంగా ఎస్ఐ శుభ శేఖర్ , తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు



అన్నదానం నిర్వాహణలో భక్తులు


## ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

నూజివీడు బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ - 2966), 19-182, ఎమ్‌విఆర్ ఎన్‌క్లేవ్, హనుమాన్ జంక్షన్ రోడ్డు, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ ప్రక్కన, నూజివీడు, ఆంధ్రప్రదేశ్ -521201. ఫోన్: 08656-235669, E-mail: iob2966@iob.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన**

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)**

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, నూజివీడు బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు తేదీ:31-01-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.27,57,009/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల యాభై ఏడు వేల తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, నూజివీడు బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.28-02-2025న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com/eauction-psb/bidder-registration నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీతలు/తనఖాదారుల పేరు మరియు చిరునామా: శ్రీ చక్రాల శోభన్ వేణు గోపాలరావు, డి.నెం.2-13-5, గాంధీ నగర్, నూజివీడు - 521201.
వేరొక చిరునామా: శ్రీ చక్రాల శోభన్ వేణు గోపాలరావు, ఫ్లాట్ నెం.304, 3వ ఫ్లోర్, క్లాసిక్ టవర్స్, ఆర్.ఎస్.నెం.583, నూజివీడు - 521201.

NPA తేది. 29.01.2023 — డిమాండ్ నోటీసు తేది : 23.01.2024

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : రూ.24,44,811/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 24-04-2024

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: రూ.25,17,470/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: ఏలూరు జిల్లా, నూజివీడు టౌన్ మరియు మున్సిపాలిటీ, డి.నెం.7-321, ఆర్.ఎస్.నెం.583, లే అవుట్ బిపి నెం.24/2012 మరియు బి.ఎ.నెం.36/2012 వద్ద 1339 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 48.89 చ॥గ॥లు లేదా 40.88 చ॥మీ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంలో గల క్లాసిక్ టవర్స్ 3వ అంతస్తు నందు 1061 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 112 చ॥అ॥ల కామన్ ఏరియా, 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల నివాస ఫ్లాట్ నెం.304 యావత్తు ఆస్తి. ఫ్లాట్ హద్దులు: తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

రిజర్వ్‌ధర: రూ.18,60,000/- — ధరావత్తు ధర : రూ.1,86,000/- — బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-

వేలం తేది మరియు సమయం: తేది.28-02-2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు మరియు https: //baanknet.com/eauction-psb/bidder-registration ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com/eauction-psb/bidder-registration పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 27-02-2025, సాయంత్రం 5.00 గంటలలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.12-02-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:12-02-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.27-02-2025, సా॥ 5.00 గం॥ల వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : https: //baanknet.com/eauction-psb/bidder-registration లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, నూజివీడు బ్రాంచ్, 19-182, ఎమ్‌విఆర్ ఎన్‌క్లేవ్, హనుమాన్ జంక్షన్ రోడ్డు, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ ప్రక్కన, నూజివీడు, ఆంధ్రప్రదేశ్ -521201. ఫోన్: 08656-235669,, ఇ-మెయిల్ : iob2966@iob.in లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network (BAANKNET) , రిజిస్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వదాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వదాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.baanknet@psballiance.com (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 11-02-2025, ప్రదేశం : నూజివీడు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్